TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాశ్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 70 బుధవారం, ఏప్రిల్ 08, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో

## కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు



హైదరాబాద్ : కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారుమోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది : తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్?ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నాన న్నారు. చర్చకు సిద్ధం : పినరయి విజయన్? కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్‌షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ దిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్ మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు.


### బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో

# ఆ దేవుడికే తెలుసు



కోల్‌కతా: కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్?కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్‌పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి."ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్‌నాథ్ ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు.కేంద్రంపై టీఎంసీ ఫైర్‌మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది.

# ఇరాన్‌కు ట్రంప్ తుది హెచ్చరిక ఈ రాత్రితో అంతం తప్పదా?



అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ దేశానికి సంబంధించి అత్యంత భయంకరమైన హెచ్చరిక జారీ చేశారు. ఈ రాత్రికే ఇరాన్ నాగరికత మొత్తం అంతమైపోతుందని, దాన్ని మళ్ళీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని ఆయన తన సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. గత 47 ఏళ్లుగా ఇరాన్‌లో కొనసాగుతున్న అణచివేత, అవినీతికి ఈ రాత్రితో ముగింపు పలుకుతామని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, ఇది జరగాలని తాను కోరుకోకపోయినా తప్పడం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారింది



హైదరాబాద్ :తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రం నుంచి ఆరుగురు వ్యక్తులు ఉద్యమంలో ఉన్నారని, వారు కూడా బయటకు రావాలని కోరుతున్నామన్నారు. కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టలు ప్రాంతం చాలా కాలం పాటు అభివృద్ధికి దూరమైందన్నారు. గూడేల్లో ఉన్నవారికి కనీస సౌకర్యాలు అందలేదన్నారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వం తరఫునుంచి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఏర్పడిందన్నారు.ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అత్యంత కీలకమని తెలిపారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణతో కలిసి డీజీపీ పర్యటించారు. కర్రెగుట్టల్లోని పామునూరు పోలీస్ ఔట్ పోస్ట్‌కు భూమిపూజ చేశారు. ఇంటర్ ఏజెన్సీ కోఆర్డినేషన్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో రోడ్లు వేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి : కర్రెగుట్టలు ప్రాంత అభివృద్ధికి అటంకంగా ఉన్న సమస్య చాలా వరకు తీరిపోయిందని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి దూరమైన ప్రాంతాలను మిగతా ప్రపంచంతో అనసంధానం చేయాలని, అలా చేస్తేనే ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకుంటాయని కేంద్ర, రాష్ట్రాలు భావించాయని తెలిపారు. ఏ ప్రాంతం అయిన బాగుండాలంటే మౌలిక వసతులు, భద్రత బాగుండాలన్నారు.కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టల్లో అభివృద్ధికి దూరమైందని, ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ముమ్మందు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ నక్సల్స్? విముక్త ప్రాంతంగా మారిందని వివరించారు. పామునూరు గ్రామస్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, సోలార్ లాంతర్లను డీజీపీ పంపిణీ చేశారు. అటవీ చట్టాలను ఉల్లంఘించకుండా కర్రెగుట్టల్లో రోడ్లు వేస్తున్నామని ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశం ఉందన్నారు."మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉండటం వల్ల కర్రెగుట్టలు చాలా కాలం పాటు అభివృద్ధికి దూరంగా ఉండిపోయింది. కనీస సౌకర్యాలైన రోడ్లు, వీధిలైట్లు లాంటివి లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. నక్సల్స్? దాదాపు అంతరించడంతో అభివృద్ధి దిశగా పడుతున్నాయి. బాహ్యప్రపంచంతో అనుసంధానం ఏర్పరిచేందుకు రోడ్లు ఉపయోగపడతాయి. అందులో భాగంగానే ఇక్కడ రోడ్లు వేయడం జరిగింది. ఇప్పటి వరకు 13 కి.మీ రోడ్ల నిర్మాణం పూర్తయింది "– శివధర్ రెడ్డి, తెలంగాణ డీజీపీ

# బీజేపీ అధికారంలోకి రాగానే

## దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం



అసోం :ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోం ను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్ని కల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యస్త్రాలు సంధించారు."రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబా టుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరి గా ఏరిపారేస్తాం.చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్ అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ–ఎన్‌డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్ షా అన్నారు.మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహంమరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్?ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్‌ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్‌ఎస్‌ఎస్‌ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్

### మోదీ నాయకత్వంలో అణు రంగంలో

# దూసుకుపోతున్న భారత్



అమరావతి, ఏప్రిల్ 07: దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు.తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీని ఒక దార్శనిక, బలమైన నాయకుడిగా ప్రశంసించారు. భారతదేశానికి "సరైన సమయంలో సరైన నాయకుడు" అని ఆయనను అభివర్ణించారు. భారతదేశాన్ని ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దడంలో, అభివృద్ధి చెందిన దేశంగా లక్ష్యంగా పెట్టుకోవడంలో, మరియు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి "డబుల్–ఇంజిన్" మద్దతు అందించడంలో మోదీ పాత్రను నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు.ప్రధాని మోదీపై చంద్రబాబు నాయుడు అభిప్రాయాలలోనిదార్శనిక నాయకత్వం: మోదీ నాయకత్వం ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిందని, ఇది భారతదేశ ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్‌ను పెంచి, దేశానికి గర్వకారణమని నాయుడు విశ్వసిస్తున్నారు.ఏపీకి మద్దతు: ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధిలో మరియు ?2.08 లక్షల కోట్ల విలువైన ప్రధాన అందిస్తున్న అచంచలమైన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు.దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

### మళ్లీ అధికారంలోకి రావాలంటే

# సైనికుల్లా పని చేయాలి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్‌ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండె కాయ గ్రామాల్లో ఉందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని గుర్తు చేశారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్ ఇచ్చామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు.. నిధులు.. నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలను టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు.

# రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. సింగిల్ డిజిట్‌కే కాంగ్రెస్ పరిమితం



హైదరాబాద్, ఏప్రిల్ 07: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు.పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేం దుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు.

# ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: జేఏసీ డిమాండ్






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 7:**
తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, టీఎన్జీవో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ముషీరాబాద్‌లోని రెవెన్యూ భవన్ (టి ఆర్ ఈ ఎస్ ఏ)లో మారాం జగదీశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ మరియు పెన్షనర్స్ సంయుక్త చర్య సమితి విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.
ప్రధాన డిమాండ్లు: ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ (కరువు భత్యం) వాయిదాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2వ పే రివిజన్ కమిటీ (పీఆర్సీ) సిఫార్సులను సత్వరమే అమలు చేయాలని అన్నారు. ఉద్యోగులందరికీ ప్రయోజనం చేకూరేలా కొత్త హెల్త్ స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని సూచించారు. సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఈ డిమాండ్లపై సమగ్ర చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా కోరింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, ప్రతినిధులు పాల్గొని తమ మద్దతు తెలిపారు

# దళిత రత్న అవార్డుతో ఈరగళ్ళ మహేందర్‌కు ఘన సత్కారం



**మన మహతి న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 7:**
భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్రభారతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న పలువురు ప్రముఖులను ప్రభుత్వం గౌరవించింది. ఈ క్రమంలో మేడ్చల్ జిల్లా దేవరయాంజాల్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఈరగళ్ళ మహేందర్‌కు ఆయన చేస్తున్న నిరుపమాన సేవలను గుర్తిస్తూ "దళిత రత్న అవార్డు"ను ప్రదానం చేశారు. జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు, జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ ముఖ్య అతిథులుగా హాజరై మహేందర్‌కు అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. సేవలకు గుర్తింపుగత కొంతకాలంగా దళితుల అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల విద్యా అభివృద్ధి, సామాజిక చైతన్యం పెంపు వంటి విభిన్న రంగాల్లో మహేందర్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నందుకే ఈ గౌరవం దక్కిందని కమిటీ సభ్యులు తెలిపారు. అభినందనలు వెల్లువమహేందర్‌కు 'దళిత రత్న' అవార్డు రావడం పట్ల మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహేందర్‌ను ప్రత్యక్షంగా కలిసి అభినందించిన ఆయన, భవిష్యత్తులో ఆయన సేవలు మరింత విస్తరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రజాప్రతినిధులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు.

**- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో సమీక్ష సమావేశం.**
**- ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, సైన్ బోర్డుల ఏర్పాటు పై దృష్టి.**
**- ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి.**





**సంగారెడ్డి, ఏప్రిల్ 07, మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (చీనా×) అధికారులతో మునిపల్లి టోల్ ప్లాజా వద్ద సమీక్ష సమావేశం నిర్వహించి, జాతీయ రహదారులపై చోటుచేసుకుంటున్న ప్రమాదాలపై సమగ్రంగా చర్చించారు. ప్రమాదాలకు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), స్పీడ్ లిమిట్ సూచనలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలు ఉన్నట్లయితే మరమత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై జాగ్రత్తలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్ శివ ప్రకాష్, ఇండిపెండెంట్ ఇంజనీర్ సంజోగ్ డోంగ్రే, దక్కని టోల్వేస్ ప్రైవేట్ లిమిటెట్ ప్రాక్ట్ హెడ్ ప్రవీణ్ దూబే, ఐఐటి రోడ్డు ఇంజనీరింగ్ ఎక్సపర్ట్ దిగ్విజయ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్, రామకృష్ణ రెడ్డి, శివలింగం, సుమన్ కుమార్, ఎస్పీ లు రాజేష్ నాయక్, వినయ్, కాశినాథ్, రాజేందర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన వార్డు కౌన్సిలర్ అల్యూరి పావని..





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా... మంగళవారం రోజు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్యూరి పావని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాలని సూచించారు. ఆస్పత్రి పరిధిలోని వంటశాలను పరిశీలించి రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండి వారిని పర్యవేక్షిస్తూ నాణ్యమైన చికిత్సను అందించాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా చేపడుతున్నారని, అతి త్వరలో 150 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుందని, మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు మక్తల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్యూరి రవికుమార్, రామ్ నారాయణ, శాలంబిన్ ఉమార్, వల్లంపల్లి మధు, కడేచూర్ రాజేష్, అక్కల రాకేష్ కుమార్, నీలి ఉదయ్, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అభివృద్ధికి సహకరించాలి

**- ప్రజా పాలనలో.అందరు సమానమే.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్**

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గంలో.మాగనూర్ మండలంలో గతంతో పోలిస్తే ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన సవ్యంగా సాగుతుందని నిజమైన నిరుపేదలు అన్ని విధాలు అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్క గ్రామాల సర్పంచులు ఆయా పార్టీల నాయకులు సంపూర్ణంగా సహకరించి గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో గతంలో పది సంవత్సరాలపాటు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎన్ని ఎళ్లు మంజూరు చేసింది ఎన్నో ఇల్లు కట్టించిందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. నిన్న అమ్మపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి అధికారులు ఫోటో కాల్ పాటించలేదని గ్రామ సర్పంచ్ అనడం సవ్యం కాదని అన్నారు. అమ్మపల్లి నిజమైన లబ్ధిదారుల సంవత్సరంలోపు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నిన్న మంచి రోజు ఉన్నందుకు వాళ్లు గృహప్రవేశం చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిరాలు శ్రీ మతి గోవిందమ్మ పిలుపుమేరకు గృహప్రవేశానికి హాజరు కావడం జరిగింది ఆ



యొక్క కార్యక్రమానికి మేము కేవలం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మాత్రమే చూస్తున్నామని నిజమైన పేదలకు లబ్ధి జరుగుతే అదే చాలని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కాకుండా ఇతర పార్టీ నుంచి గెలిచిన సర్పంచ్లు ఉన్న గ్రామాలకు కూడా సమానంగా ఇందిరమ్మ ఇల్లు మహిళలకు మంజూరు చేయడంతో పాటు ఇతర అభివృద్ధి పనులు మంత్రి గారి ఆదేశానుసారంతో అభివృద్ధి పనులు మట్టి రోడ్లు, స్కూల్ లకు కాంపౌండ్స్ వాల్స్ , షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, అంగన్వాడీ బిల్డింగ్స్, వివిధ గ్రామాలకు గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ టాయిలెట్స్, ప్రతి ఊరికి మినీ చౌక ధర దుకణాలు, మాగనూర్ నుండి అచ్చంపేట బీటీ రోడ్డు చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచుల చేతుల మీదుగానే భూమి పూజ కాని ప్రారంభాలు కానీ ప్రతి కార్యక్రమాన్ని తీసుకువెళుతున్నాం కావున వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ నాయకులు గ్రహించాల్సిందిగా మిమ్మల్ని అందరిని ప్రత్యేకంగా సహకరించాల్సిందిగా కోరుతున్నాను..

# తెలంగాణ రాష్ట్ర నేరెడ్కో వైస్ ప్రెసిడెంట్ ముమ్మా రెడ్డి ప్రేమకుమార్ ని సన్మానించిన జనసేనపార్టీ మణికంఠ గౌడ్.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గశీ .తెలంగాణ రాష్ట్ర నేరెడ్కో వైస్ ప్రెసిడెంట్ ముమ్మా రెడ్డి ప్రేమకుమార్ ని సన్మానించిన తెలంగాణ జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు మరియు మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మంగళవారం. హైదరాబాద్ కూకట్పల్లి లో తెలంగాణ జనసేన జనసేనపార్టీ కార్యాలయం లో ఇటీవల తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో కీలక పాత్ర పోషించి డెవలపర్లకు ప్రభుత్వనికి మధ్య మధ్యవర్తిగా పనిచేస్తూ ఇండస్ట్రీ అభివృద్ధికి కృషి చేస్తున్న నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నారెడకో తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ మరియు మహబూబ్ నగర్ పార్లమెంట్ మరియు సైబరాబాద్ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన లినారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్.మరియు కోళ్ల శంకర్ మరియు కలిగినీడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## చెస్ లో వరల్డ్ రికార్డ్ సాధించిన శ్రీయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ కు అభినందనలు మంత్రి వాకిటి శ్రీహరి



**మన మహతి న్యూస్ ప్రతినిధి.** చెస్ లో వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టించిన శ్రీయాన్ష్ నభూతో నా భవిష్యత్ అన్నట్లుగా ఆడటం తెలంగాణకు గర్వకారణం 2 సంవత్సరాల 11 నెలల వయసులో రికార్డు నమోదు చేయడం చిన్న విషయం కాదు30 నిమిషాల్లో టార్గెట్ చేయాల్సింది 15 నిమిషాల్లోనే 21 చెక్ మేట్ చేయడం శ్రీయాన్ష్ ప్రతిభకు నిదర్శనంజూన్ నెలలో బ్రిటన్ పార్లమెంట్ లో అవార్డు అందుకోనున్న శ్రీయాన్ష్ కు శుభాకాంక్షలుమంత్రి కొండా సురేఖ దంపతులు, శ్రీయాన్ష్ తల్లిదండ్రులు కొండా సుస్మితా, అభిలాష్, కోచ్ రాజశేఖర్, గిన్నిస్ బుక్ రికార్డ్ ప్రతినిధి ఉజ్వల చౌహాన్, కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధన్యవాదములుసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అండగా ఉంటామని ప్రకటించిన మంత్రి వాకిటి శ్రీహరి

## చిన్నతనం నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండండీ

**- ప్రదానోపాధ్యాయులు దండు శేఖర్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల్ గ్రామం. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ందరూ ధ్యానం చేశారు



ఈ సందర్భంగా విద్యార్థులు చిన్నతనం నుండే చెడు అలవాట్లకు దూరంగా




ఉంటూ మంచి ఆరోగ్యకరమైన అలవాట్లను ఏర్పరచుకోవాలని సూచించారు. అదేవిధంగా శారీరక,మానసిక,భావావేశ,దైవాత్మక, ఆలోచనాత్మక అంశాలలో పరిశుభ్రతను అలవరుచుకోవాలని విద్యార్థులను కోరడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించనైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,ఆస్మా నిషాత్,జ్యోతి,పద్మావతమ్మ,వాలంటీర్స్ శిరీష,అఖిల,సర్వీస్ పర్సన్స్ సోఫి, శివమ్మ పాల్గొన్నారు

## అమరవీరుల కుటుంబాలకు అండగా బిజ్జా శ్రీను గౌడ్ -- నాగులు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఏప్రిల్ 7:**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మాజీ మున్సిపల్ చైర్మన్ బిజ్జా శ్రీను గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ ఆర్‌జీకే కాలనీకి చెందిన దివంగత ఉద్యమకారుడు నాగులు కుమార్తె వివాహానికి తన వంతు సహాయంగా రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్దన్నలా అండగా నిలిచారు.తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, ఆ సమయంలోనే ప్రాణాలు కోల్పోయిన నాగులు కుటుంబాన్ని శ్రీను గౌడ్ పరామర్శించారు. ఆయన కుమార్తె వివాహం నిశ్చయమైన విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి, ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో వారి నివాసానికి వెళ్లి నగదును అందజేశారు. పెళ్లి ఏర్పాట్ల గురించి తెలుసుకుని కుటుంబ



సభ్యులను ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా శ్రీను గౌడ్ మాట్లాడుతూ, "రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన నాగులు వంటి ఉద్యమకారుల వల్లే నేడు మనం స్వరాష్ట్రాన్ని అనుభవిస్తున్నాం. వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి ధర్మం. నాగులు కుమార్తె వివాహం ఘనంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

తమ కష్టకాలంలో గుర్తుంచుకుని ఆర్థికంగా సహాయం చేసినందుకు నాగులు కుటుంబ సభ్యులు బిజ్జా శ్రీను గౌడ్‌కు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తిరువూరులో మరో పర్యాయం రోడ్డు ఎక్కిన తెలుగుదేశం పార్టీ నేతల రాజకీయం

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.8**

తిరువూరులో మరో పర్యాయం రోడ్డు ఎక్కిన తెలుగుదేశం పార్టీ నేతల రాజకీయం హైవే ప్రక్కన 2.వ వార్డు టీడీపీ నాయకుడు షేక్ షాహిన్ పాత ఇనుము వ్యాపారం ప్రారంభించాడు.హైవేపై ఆక్రమణలు తొలగించాలంటూ హైవేపై బైఠాయించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.షాహిన్ కు మద్దతుగా రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ తో పాటు భారీగా చేరుకున్న పట్టణ తెదేపా నేతలు.ఈ ఎమ్మెల్యే మాకొద్దంటూ డౌన్ డౌన్ ఎమ్మెల్యే అంటూ పట్టణ తెదేపా నేతలు నినాదాలు.ధీటుగా ప్రతి నినాదాలు చేసిన ఎమ్మెల్యే వర్గీయులు.హైవేపై ట్రాఫిక నుకొంత దూరంలోనే నిలిపేసిన పోలీసులు.తీవ్ర ఆందోళన అనంతరం నిష్క్రమించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



## జవహార్ నగర్ లోని 0-18 వయస్సు గల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్ అన్నారు.

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**

జవహార్ నగర్ లోని 0-18 వయస్సు గల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఛైర్మన్ సీత దయాకర్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు చందన, సరిత హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జవహార్ నగర్ లోని పిల్లలను కాపాడడమే కాకుండా వారికి అవసరమైన మౌళిక సదుపాయాలైన విద్యా వైద్యం అందించడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తుకు ఇప్పుడు మనం అందించే తోడ్పాటు రేపటి పునాది కావాలన్నారు. దీని కోసం జిల్లాయంత్రాంగం మొత్తం కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. అక్కడ ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకోని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొక్కటిగా చేసుకుంటూ ముందుకు వెళ్దామన్నారు. బాలల హక్కులరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళితే ఆ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామన్నరు. ఈ స్పెషల్ డ్రైవ్ అన్ని శాఖలు తమ తమ విధులను అంకితభావంతో పని చేయడమే కాకుండా, ఆ పిల్లలు మన పిల్లలే అనే ఆలోచనతో చేస్తే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించగలమన్నారు. అక్కడ ఉంటున్న పిల్లల వివరాలను సేకరించి అందులో స్కూలుకు వెళ్లని పిల్లల వివరాలను స్కూలు మానేసిన పిల్లల వివరాలను తనకు అందించాలని సూచించారు. అదేవిధంగా అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అక్కడి పిల్లలకు కనీసం ఆధార్, బర్త్, కాస్ట్ సర్టిఫికేట్ లు లేని వారు చాలా మంది ఉన్నారని, వారికోసం అక్కడే ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి అందించాలని కీసర ఆర్డీఓను కోరారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రాపౌట్ వంటి అనేక సమస్యలు అక్కడ ఉన్నాయని జిల్లాయంత్రాంగం సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధతో ఈ సమస్యలను పరిష్కరించాలన్నారు. అందుకుగాను ఏ విధంగా ముందుకువెళితే సమస్యలను పరిష్కరించగలమో అధికారులు వారి వారి అభిప్రాయాలను సలహాలను తెలియజేయాలన్నారు. చైల్డ్ లేబర్ చాలా మంది ఉన్నారని లేబర్ డిపార్ట్ మెంట్ వారిని గుర్తించి వివరాలు అందించాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ తరహాలో ఇప్పుడు కూడా ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి చైల్డ్ లేబర్ ను గుర్తించాలన్నారు. అవసరమైతే సంబంధిత అధికారులకు, ఉన్నతాధికారుల దృష్టికి ఈసమస్యలను తీసుకువెళ్లి వారి సహాయ సహకారాన్ని తీసుకొని సమస్యను పరిష్కరిద్దామన్నారు.జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్దంగా ప్రాధాన్యతను బట్టి ఆయా ప్రాంతాలలోని పిల్లలకు కావలసిన సదుపాయాలను అందిస్తూ ఆ వాతావరణం నుండి బయటకు తీసుకురావడానికి కావలసిన చర్యలను అన్ని శాఖలు, ఎన్జీఓల






సమన్వయ సహకారంతో నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి సమస్యకు వేర్వేరు కారణాలు ఉంటాయి, కాబట్టి వాటి పరిష్కారాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. ఈ ఏప్రిల్ నెలలో అంగన్‌వాడీల ద్వారా ఫ్యామిలీ సర్వే జరుగుతుంది కాబట్టి, ఆ డేటాను కూడా మనం క్రాస్ వెరిఫై చేసుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా వారి సామాజిక-ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా విద్యా, వైద్య, లేబర్, మహిళ శిశు సంక్షేమ, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు, పోలీసు, ఎక్సైజ్, పరిశ్రమలు,రెవెన్యూ, డిఆర్డిఓ, డ్రగ్ కంట్రోల్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకొని, కావలసిన సలహాలను సూచనలను అందించారు.

ఈ కార్య్రక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు....

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించిన

**తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.8**

రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో తిరువూరు డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించిన డివిజనల్ అధికారి ఏ.కుమార్

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు పలు సూచన నుంచి అవగాహన కల్పించిన అధికారి

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు చెందిన సహాయ సంచాలకులు ( ఏడి)వ్యవసాయ అధికారి ( ఏవో)లకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించిన డివిజనల్ అధికారి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్ )ను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాలలో (హాస్టల్స్) విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించబడేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎండాకాలాన్ని దృష్టిలో




ఉంచుకుని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసి,అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎండాకాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం పై సూచనలను కచ్చితంగా అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్

## సెరెంగెటి ఎస్టేట్స్, డల్లాస్ (టెక్సాస్-యుఎస్ ఎ) ఆర్థిక సహకారంతో నూతన అంగన్వాడీ కేంద్రం నిర్మాణం






**మన మహతి న్యూస్**

ఉప్పుసాక గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ ఆదివాసి గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. భవనం లేక చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సామాజిక సేవకులు రూప్లా నాయక్, కొంగర పురుషోత్తంరావు, రామచంద్రరావు కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు రూ. 2 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు.ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ కె రేవతి భవనాన్ని ప్రారంభించి ఐసిడిఎస్ శాఖకు అప్పగించారు. అనంతరం గర్భిణీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ ఐజిడీ ప్రమీల, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు, వార్డు సభ్యులు భీమరాజు, భద్రయ్య, దేవయ్య, జోగయ్యతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు ఇతరులు పాల్గొన్నారు

# తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థ.. ఒక్కో గ్రామానికి ముగ్గురు చొప్పున 30 వేల వాలంటీర్లు: మంత్రి తుమ్మల



తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు భూసార ఆరోగ్య వాలంటీర్లు ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియవిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది.ఈ నేపథ్యంలోనే సోమవారం ఇక్రిశాట్‌లో తొలి విడత సాయిల్ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడటాన్ని పెంచాలని సూచించారు. భూమి రసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే.. పండించిన పంటలో పౌష్టికాహారం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు జీలుగ, పిల్లిపెసర సహా ఇతర పచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూ సారాన్ని పెంచాలని హితవు పలికారు.పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల తెలిపారు. భూసార ఆరోగ్య పరిరక్షణను ఒక ఉద్యమంలా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు వాలంటీర్ల చొప్పున కేటాయించనున్నట్లు వివరించారు. ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు.. తమ పరిధిలో ఉన్న రైతులకు భూసారం ఎలా కాపాడాలి.. పంటకు భూమిని ఎలా తయారు చేయాలి అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను తీసుకువచ్చే నైపుణ్యాలను నేర్పిస్తారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే రైతు ఉత్సవాల్లో అన్నదాతలు భారీగా పాల్గొనేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఇక్రిశాట్‌లోని వ్యవసాయ క్షేత్రాలను ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్.. వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సహా పలువురు అధికారులతో కలిసి.. మంత్రి సందర్శించారు.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు జాగ్రత్త: సీపీ సజ్జనార్



**హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని. ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితులోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు.ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఎఎవతీఎతీఱఎవ.గ్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు:




**ములుగు, ఏప్రిల్ 7 :** అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్

# కనుబడుటలేదు ప్రశాంత్

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ ఏప్రిల్ 7**

మల్కారం , అరుంధతి నగర్ కు చెందిన పోల పొంగు సుజాత వైఫ్ ఆఫ్ రాంబాబు ఏజ్ :40 ఎతీం గత కొంతకాలంగా పైన తెలిపిన ప్రదేశంలో నివసిస్తున్నారు .సుజాత పెద్దకొడుకు అయిన ప్రశాంత్ ం/శీ రాంబాబు ఖస్త్రవ: 24 ఎతీం,లేబర్గా పనిచేస్తుంటాడు. తేదీ 05.04 .2026 నాడు ఉదయం పనికి వెళ్లి సాయంత్రం 6:30 గంటలకు పని నుండి ఇంటికి వచ్చి బయటికి వెళ్ళొస్తానని తన బైక్ పై ఇంటి నుండి వెళ్ళినాడు. మరల ఎంతటికి తిరిగి రాలేదు. తర్వాత రాత్రి 10 గంటలకు అతని ఫోన్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుంది .అయితే సుజాత తెలిసిన వారి ఇండ్లలో బంధువులలో ఇండ్లలో అంతటా వెతికిన ఎక్కడ ప్రశాంత్ ఆచూకీ తెలవలేదు. కావున ప్రశాంత్ తల్లి గారైన సుజాత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది...



# కేరళం ప్రజలారా మా సీఎం మాటలు నమ్మకండి.. మీ ఓటు ఆయనకే వేయండి:

**కేరళం:** అసెంబ్లీ ఎన్నికల ప్రచార వేడి తెలంగాణను తాకింది. దానికి కారణం సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు కేరళలో కాంగ్రెస్ తరపున ప్రచారం చేయటమే. ఇప్పటికే సీఎం రేవంత్.. కేరళం సీఎం పినరయి విజయన్ మధ్య మాటల యుద్ధం మట్నదలైంది. కేరళం ప్రజలను విజయన్ మోసం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పాలన అందిస్తోందని.. ఆరు గ్యారంటీలను అమలు చేసి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని రేవంత్ ఎన్నికల ప్రచారంలో తెలిపారు. కేరళంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీలు అమలవుతాయని అక్కడి ప్రజలకు హామీ ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రేవంత్ హామీలకు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నిలువునా మోసం చేశారని ట్విట్టర్ వేదికగా ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా కాంగ్రెస్ ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని అన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా అన్ని హామీలను తొంగలో తొక్కారని అన్నారు. 'కేరళం ప్రజలకు తెలంగాణ బిడ్డ నుంచి సందేశం ఇస్తున్నా. తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కేరళంలో ప్రచారం చేస్తున్నారు. నేను కేరళం ప్రజలను కోరుతున్నా.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయింది. ఆరు గ్యారంటీలు ఇచ్చి హాఫ్ గ్యారంటీ మాత్రమే అమలు చేశారు. ఆ తర్వాత ఏ హామీని అమలు చేయలేదు.నేను తెలంగాణ బిడ్డను. తెలంగాణలో ఉంటున్నా. త్వరలోనే నేను తెలంగాణలో పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నాను. తెలంగాణ బిడ్డగా నమ్మకంతో చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే తెలంగాణ మహిళలను నెలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను, బోనస్ ఇవ్వకుండా రైతులను, పెన్షన్లను పెంచకుండా వృద్ధులను, రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేశారు. మట్నత్తంగా తెలంగాణలో కాంగ్రెస్ హిస్టరీ మట్నత్తం మోసపూరితమే. కాంగ్రెస్ పార్టీకి మోసం, అవినీతి ఈ రెండే తెలుసు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం మాదిరిగా చూస్తోంది. కేరళ ఎన్నికలకు సైతం తెలంగాణ నుంచే డబ్బు వెళ్తోంది. కేరళం ప్రజలను నా విజ్ఞప్తి ఇదే. విజయన్ గారు ఇప్పటికే అద్భుతమైన పాలన అందించారు. మీ అందరిని కోరతున్నా.. మా సీఎం మాటలు నమ్మకుండి. దయచేసి లెఫ్ట్‌కు ఓటేయండి, పినరయి విజయన్ గారిని గెలిపించండి. ఇది నా రిక్వెస్ట్.' అని కవిత వీడియో రిలీజ్ చేశారు.

# కానుబడుటలేదు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ ఏప్రిల్ 7**

బాలాజీ నగర్ కు చెందిన చవాన్ జగన్ వయస్సు 50 సంవత్సరాలు గత కొంతకాలంగా బాలాజీ నగర్ లో ఉంటూ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. తన భార్య ఐదు సంవత్సరాల క్రితం చనిపోవడంతో నలుగురు పిల్లలు చూసుకుంటున్నాడు . అయితే జగన్ రోజు ఉదయం ఆటో కి వెళ్లి తిరిగి మరల రాత్రికి ఇంటికి వస్తాడు అయితే తేదీ 01.04.2026 నాడు ఆటో తీసుకొని బయటికి వెళ్లిన జగన్ తిరిగి ఇంతకీ ఇంటికి రాకపోవడంతో జగన్ కొడుకు అయినా కుమార్ తన అత్త అయిన గీతకి ఫోన్ చేసి జగన్ ఇంకా ఇంటి రాలేదు అని తెలుపగాక వెంటనే మేము మా చుట్టుపక్కల ఇండలో మరియు బంధుమిత్రులలో వెతికిన ఆచూకీ తెలపలేదు .మరియు జగన్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుంది .కావున జగన్ చెల్లెలు అయిన గీత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది....



# ఒక్క ఏడాదిలోనే వేల కోట్లు దోచేసిన సైబర్ నేరగాళ్లు - వారి అంతిమ లబ్ధిదారు ఎవరు?

**హైదరాబాద్ :** రోజురోజుకు అంతకంతకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల అంతిమ లబ్ధిదారులు ఎవరో తేల్చడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దృష్టి సారించారు. మాయమా టలతో అమాయకులు బ్యాంకు ఖాతాలను కొల్లగొట్టి దారి మళ్లించిన నిధులు, తద్వారా నేరగాళ్లు సమకూర్చుకున్న ఆస్తులను జప్తు చేసే దిశగా పావులు కదుపుతోంది. దర్యాప్తులో భాగంగా ఆయా ఖాతాదారులకు నోటీసులిచ్చి విచారణ చేయనుంది. కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు భారీ స్థాయిలో నమోదవు తున్నాయి.వేల కోట్లను దోచేస్తున్నారు : పల్లె, పట్టణమనే తేడా లేకుండా అవకాశమున్న ప్రతిచోటా ప్రతి ఒక్కరిపై సైబర్ నేరగాళ్లు పంజా విసిరి అందినకాడికి దోచేస్తున్నారు. అమాయకులు, ఉన్నత విద్యావంతులు, ఉన్నతాధికారులు కూడా వీరి బాధితులు కావడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లో ఓ వ్యక్తి అత్యధికంగా రూ.16 కోట్లు పోగొట్టుకోవడం ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం. మొత్తంగా సైబర్ నేరగాళ్లు 2025లో దేశవ్యాప్తంగా రూ.22,495 కోట్లు, 2024లో రూ.22,845 కోట్లు దోచేశారంటే ఎంత మంది జీవితాలు




ప్రశ్నార్థకం అవుతున్నాయో ఇక్కడ అర్థం చేసుకోవచ్చు.ఫిర్యాదులో జాప్యంతో చేయిదాటిపోతూ : సైబర్ నేరాలను నియంత్రించేందుకు దర్యాప్తు సంస్థలు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేరగాళ్ల మోసాలకు అడ్డుకట్ట మాత్రం పడడం లేదు. ఈ క్రమంలో ఈ తరహా నేరాలను నియంత్రించి, బాధితులకు ఊరట కలిగించేందుకు కేంద్రం ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) పేరుతో ప్రత్యేక వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే 1930 నంబరుకు ఫోన్ కాల్? చేస్తే ఖాతా నుంచి కొల్లగొట్టిన డబ్బు నేరగాడి ఖాతాలో జమకాకుండా ఆపేందుకు ప్రయత్నిస్తోంది.ఉత్తరాది రాష్ట్రాల నుంచే జరిగేవి : అయితే చాలామంది ఆలస్యంగా ఫిర్యాదు చేస్తుండటంతో ఫలితం అంతంత మాత్రంగానే ఉంటుంది. దేశవ్యాప్తంగా 2020 నుంచి ఇప్పటివరకూ సైబర్ నేరాల కారణంగా బాధితులు సుమారు రూ.55 వేల కోట్లు పోగొట్టుకోగా రూ.8,690 కోట్లను మాత్రమే తిరిగి ఇప్పించగలిగారు. మిగతా సొమ్మును నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో మటుమాయం చేశారు. ఇందులో ముఖ్యమైన 252 కేసుల్లోనే రూ.35,925 కోట్లకుపైగా నగదు దారి మళ్లినట్లు గుర్తించిన ఈడీ తాజాగా వాటిపై దృష్టి కేంద్రీకరించింది. ఆయా రాష్ట్రాల పోలీ సులు నమోదు చేసిన కేసుల వివరాలను అనాల సిస్ చేస్తున్నారు. గతంలో రాజస్థాన్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచే ఎక్కువ ఈ సైబర్ నేరాలు జరిగేవి. ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించాయి.ఆ ఖాతాదా రులతో నేరగాళ్లకు సంబంధం ఏంటీ? : ఇటీవల సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన లావాదే వీలన్నీ బ్యాంకు ఖాతాల ద్వారానే జరిగాయని గుర్తించిన ఈడీ ఆయా ఖాతాదారులను విచారణ చేసేందుకు సిద్ధమవుతోంది. అంతిమంగా డబ్బు ఎవరి ఖాతాలో జమైంది ఆ ఖాతాదారుతో నేరగాళ్లకు ఉన్న సంబంధం ఏమిటి? సొమ్మును దేనికి ఉపయోగించారనే విషయాలపై ఆరా తీయనుంది.ఆస్తులను జప్తు చేయడంతో బాధితులకు పంపిణీ : అనుమానిత ఖాతాల్లో ఉన్న సొమ్ము, కూడబెట్టుకున్న ఆస్తులను జప్తు చేయడంతోపాటు న్యాయస్థానం ఆదేశాల మేరకు బాధితులకు పంపిణీ చేయాలన్నది ఈడీ దర్యాప్తు ముఖ్య ఉద్దేశం. క్రిప్టోగా మార్చి విదేశాలకు తరలించినట్లు గుర్తిస్తే ఆ ఖాతాలు ఎవరివో తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని సంబంధిత అధికార వర్గాల తెలిపినట్లు సమాచారం. వృద్ధులు పరువు పోతుందన్న భయంతో సైబర్ నేరగాళ్లు అడిగినంతా నగదు ఇచ్చేస్తున్నారు. పోలీసులు, మీడియా కల్పిస్తున్న అవగాహనతో ఇటీవల వేల కోట్ల డబ్బులు సైబర్ నేరగాళ్లు కాజేస్తుండటం కలకలం సృష్టిస్తోంది.

# మూడు నెలల రేషన్ పంపిణీ.. క్యూలైన్‌లో గంటల తరబడి తిప్పలు

**హైదరాబాద్ :** ప్రభుత్వం ఏప్రిల్ నెలలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం తీసుకునేందుకు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం సరిపడా రేషన్ సరఫరా చేయడంలో విఫలమవడంతో వినియోగ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా ప్రాంతాల్లో రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో లేవని షాపులను మూసివేశారు. తెరిచి ఉన్న షాపులకు వెళ్లి వినియోగదారులు ఆరా తీయగా.. డీలర్లు స్టాకు రావడం లేదని సమాధానం ఇచ్చి తిప్పి పంపిస్తున్నారు. చాలా చోట్ల భారీ క్యూలైన్ లో గంటల తరబడి రేషన్ బియ్యం తీసుకోవడానికి క్యూలో నిలబడ్డారు. బయోమెట్రిక్ సర్వర్ సరిగ్గా రావడం లేదని.. అందువల్ల చాలా సమయం పడుతుందని రేషన్ షాప్ వద్ద ఉన్న వినియోగదారులు తెలియజేశారు.సికింద్రాబాద్, వారాసిగూడ సీతాఫల్ మండి, ఇందిరానగర్, కంటోన్మెంట్, రసూల్ పుర పోలీస్ లైన్, గన్ బజార్ తదితర ప్రాంతాలలో రేషన్ షాపుల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.



# ఈ కారుపై 95 ట్రాఫిక్ చలనాలు, రూ.35వేలు ఫైన్ - 3 సార్లు తప్పించుకుని ఎట్టకేలకు పోలీసులకు చిక్కి

**ఎల్బీనగర్:** ఏదైనా అత్యవసరంగా పని ఉంటేనో, తొందరపాటులోనో ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, మరిచిపోయి హెల్మెట్ ధరించకపోవ డం లాంటి ఉల్లంఘనలు అప్పడప్పుడు జరగుతుంటాయి. అలా అనుకోకుండా ఒకటి రెండు సార్లు జరిగి ఉండొచ్చు. కానీ ఓ వ్యక్తి కారుపై ఏకంగా 95 ట్రాఫిక్ చలన్లు ఉన్నాయి. అన్ని ఉన్నా చెల్లించకుండా మూడుసార్లు తప్పించుకున్న ఓ ప్రబుద్ధుడు ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. అతడి కారుపై ఉన్న చలాన్లు చూసి పోలీసులే షాక్ అయ్యారు. ఈ ఘటన ఎల్బీనగర్‌లో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం : ఎల్బీనగర్ పరిధిలోని ఓ బస్టాప్ సమీపంలో సాధారణ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కారులో అటువైపుగా వచ్చిన సురేశ్ అనే వ్యక్తిని ట్రాఫిక్ పోలీసులు ఆపారు. వాహన వివరాలు తనిఖీ చేయగా ఆ కారుపై 95 ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.34,600 చలనా జరిమానాలు బకాయి ఉన్నట్లుగా తేలింది. జరిమానాలు పెండింగ్?లో ఉండి, వాటిని చెల్లించకుండా, ట్రాఫిక్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఒకే వాహనంపై అన్ని చలాన్లు ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు షాక్ అయ్యారు. దీంతో ఆ వాహనంపై కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు మొత్తం చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్లాలని కారు యజమానికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. దీనికి అతడు నిరాకరించడంతో కారును స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుప రుస్తామని ట్రాఫిక్ సీఐ డి.వెంకటేశ్వర్లు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తప్పించుకు తిరుగుతున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై రవికుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్, రమేశ్ నాయక్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. కనీస నిబంధనలూ పట్టవు : రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్‌ను కలిగి ఉండాలి. ట్రాఫిక్ నిబంధ నలకు అనుగుణంగా నంబరు ప్లేటు కలిగి ఉండాలి. బైక్ నడిపేవారైతే హెల్మెట్, కార్లు వాహనాలైతే సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.



మన మహతి న్యూస్

బుధవారం,
ఏప్రిల్ 08, 2026

manamahatinews.com

# ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులు.. ఖండించిన నేతలు



**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపై వైసీపీ దాడులను హోం మంత్రి వంగలపూడి అనితతోపాటు పలువురు నేతలు ఖండించారు. మంగళవారం ఏబీఎన్‌తో హోంమంత్రి మాట్లాడుతూ.. డైవర్షన్ కోసమే ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. నేరప్రవృత్తి కలిగినవారే దాడులకు పాల్పడతారని వ్యాఖ్యలు చేశారు. మావిగన్‌ను పిల్లలు కూడా అంగీకరించడం లేదని తెలిపారు. జగన్ వ్యాఖ్యలను గుడ్డిగా నమ్మడం సరికాదన్నారు. ఇబ్బంది ఉంటే లీగల్‌గా వెళ్లాలని.. దాడులు సరికాదని హోంమంత్రి అనిత తెలిపారు.జగన్ తీరుపై ఎంపీ ఫైర్ఏబీఎన్- కార్యాలయాలపై దాడులు పిరికిపంద చర్యలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. వేమూరి రాధాకృష్ణ వాస్తవాలే చెప్పారని తెలిపారు. తప్పులు సరి చేసుకో కుండా అల్లరి చేయిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అమరావతికి అనుకూలమని జగన్ చెప్పలేదా అని గుర్తుచేశారు. ఆ తరువాత మాట మార్చి మూడు రాజధానులని మూడు ముక్కలాడింది జగన్ కాదా అంటూ నిలదీశారు. ఇప్పుడు మావిగన్ పేరుతో కామెడీ పీస్‌గా మారిందీ జగన్‌నే అని అన్నారు. ఇన్ని డ్రామాలు ఆడినా జగన్‌ను గుడ్డిగా అనుకరించేవారిని ఏమనాలని మండిపడ్డారు. జగన్ తానా అంటే తందానా అనే వారే ఆయన చుట్టూ ఉన్నారని అన్నారు.'పుట్టి పెరిగిన భూమి, ఊరుపై మమకారం లేదా. జగన్ ఏం చెబితే దాన్ని గుడ్డిగా సమర్థించడమేనా. పైకి వారు మాట్లాడుతున్నా... జగన్ తీరు చూసి వారే నవ్వుకుంటున్నారు. మొన్న కొంతమంది ఎంపీలు కూడా మా వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకున్నారు. జగన్‌ను గుడ్డిగా అనుకరించే వారిని చూస్తే ముత్యాల ముగ్గులో రావుగోపాలరావు సీన్లు గుర్తు వస్తున్నాయి' అంటూ ఎంపీ అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదని హితవుపలికారు. మీ తప్పులు ఇవి అని చెబితే దాడులు చేస్తారా అంటూ నిలదీశారు. చట్టం చూస్తూ ఊరుకోదని.. జైలుకు పంపిస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ హెచ్చరించారు. కక్షసాధింపు చర్యే: ఎంపీ అప్పలనాయుడు ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించా రు. జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ మూకలు దాడులు చేశాయని ఆరోపించారు. వందశాతం ఇది కక్షసాధింపు చర్యే అని ఎంపీ అన్నారు.జగన్ ఆదేశాలతోనే దాడులు: రవి నాయుడుఏబీఎన్ ప్రసారం చేసిన విషయంలో తప్పేముందని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రశ్నించారు. ఏబీఎన్ వాస్తవాలు చెప్తే దుష్ప్రచారం చేస్తారా అంటూ మండిపడ్డారు. ఏబీఎన్- సంస్థల ఎండీ రాధాకృష్ణ జీవిత చరిత్ర అందరికీ తెలుసన్నారు. వైసీపీ పార్టీ కరపత్రిక సాక్షి ప్రచారాలపై రోజూ దాడి చేయా లి కదా అని ప్రశ్నించారు. సాక్షిలో రోజూ విష ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రోత రాతలు రాస్తున్న సాక్షిని ఏం చేయాలో వైసీపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ ఆదేశాల తోనే ఏబీఎన్‌పై దుష్ప్రచారం, దాడులు చేశారని శాప్ చైర్మన్ రవి నాయుడు ఆరోపించారు.

## ఫ్యాక్షన్ బెదిరింపులకు భయపడే వ్యక్తి రాధాకృష్ణ కాదు



**అమరావతి, ఏప్రిల్ 07:** 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నిం చడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉంది అన్న సంగతి మర్చిపోవద్దు జగన్ గారు. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు' అని లోకేశ్ అన్నారు.'మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ గారు భయపడే రకం కాదు. మీ నాన్నగారు ఆంధ్రజ్యోతి కార్యాలయం పైకి బుల్డోజర్లు పంపించినా ఏబీఎన్ ఆర్కే గారు వెనక్కి తగ్గలేదు. మీ నాన్నగారు పంపిన బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి.

## వారి చొరవతోనే అమరావతి అజరామరం





**అమరావతి, ఏప్రిల్ 7:** రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్ట్ సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్ట్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని మహిళా రైతులు.న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్ట్ ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ రైతులు, రైతు మహిళలు నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్ట్‌కు మహిళా రైతులు హారతి పట్టగా.. సాష్టాంగ ప్రమాణం చేశారు రైతులు. హైకోర్ట్ వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ఏపీ హైకోర్టులో అంబటి రంబాబు పిటిషన్.. రఘురామకృష్ణ రాజును ఫాలో అయ్యారా!



మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు కస్టడీలో తనను చిత్రహింసలు పెట్టారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సిట్, సీఐడీ కాకుండా.. స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయాలని, తనను హింసించినందుకు పోలీసులపై కేసు నమోదు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు విన్నవించారు. బాధ్యులైన పోలీసులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరారు. అలాగే తనను కస్టడీకి తీసుకున్న సమయంలో సీసీటీటీ ఫుటేజ్‌ను కూడా భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగా.. గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా రిమాండ్ విధించారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న సమయంలో తనను కస్టోడియల్ టార్చర్‌కు గురిచేశారని అంబటి రాంబాబు ఆరోపిస్తునారు. అందుకే ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ నేతలు గుంటూరులోని ఓ ఆలయం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీ విషయంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య వివాదం రేగింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఆలయం దగ్గర పూజలు చేసేందుకు వెళు తుండగా పోలీసులు అడ్డుకున్నారు. అంబటి రాంబాబు తనను అడ్డుకోవడంపై పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ టీడీపీ నేతలు ఆరోపించారు. చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ కార్యకర్తలు భగ్గుమన్నారు.. గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి ఇంటిని ముట్టడించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి కూడా మహిళా కార్యకర్తలతో కలిసి అక్కడికి వెళ్లారు. అంబటి వెంటనే చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి.. అంబటి ఇంట్లో ఫర్నీచర్‌ను కొందరు ధ్వంసం చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపు చేశారు.. అంబటి నివాసం దగ్గర భారీగా పోలీసుల్ని మోహరించారు. ఆ తర్వాత అంబటిని నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులోనే కస్టోడియల్ టార్చర్ అంటూ అంబటి రాంబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.గత ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసు కూడా చర్చనీయాంశమైంది. రాజద్రోహం కేసులో తనను అరెస్ట్ చేసి గుంటూరు తీసుకొచ్చిన పోలీసులు చిత్రహింసలు పెట్టారని రఘురామ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదంటూ ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ మరోసారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సిట్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సేమ్ టు సేమ్ రఘురామలాగే అంబటి రాంబాబు కూడా పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు.. తనను కస్టోడియల్ టార్చర్ చేశారని చెబుతున్నారు.

# అమరావతికి సరికొత్త వెలుగులు చట్టబద్ధతతో పెట్టుబడిదారులకు భరోసా



రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి కలను సాకారం చేసే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో దెబ్బతీసిన బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పాదుకొల్పింది. అమరావతికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వం మరింత భరోసాను అందించింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడమే కాకుండా, గెజిట్‌లో కూడా అధికారికంగా నోటిఫై చేయబడింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో దిల్లీ నుంచి రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు విషయంలోనూ ఆశించిన మద్దతు లభిస్తోంది. శరవేగంగా నిర్మాణాలు: రాజధాని అమరావతి ప్రాంతం నేడు జీవకళను సంతరించుకుంది. దీన్ని పూర్తి చేసేందుకు 20,000 మందికి పైగా కార్మికుల రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రధాన రహదారులు, జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు కూడా వేగంవంతంగా పుంజుకున్నాయి. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సివిల్ సర్వెంట్లు, గెజిటెడ్ అధికారులు, ఎన్జీవో సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం నిర్దేశించిన అపార్ట్‌మెంట్ టవర్ల నిర్మాణం, అలాగే న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల కోసం ఉద్దేశించిన భవనాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఐకానిక్ భవనాలుగా శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్ఓడీ కార్యాలయాలు నిర్మిస్తున్నారు. వీటికి సంబంధించి టవర్లను రెండేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. 7 అంతస్తుల సీఆర్?డీఏ భవనాన్ని, దాని పక్కనే ఉన్న మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ పద్ధతిలో నిర్మించారు. ప్రస్తుతం సీఆర్?డీఏ, ఏడీసీ సంస్థలతో పాటు పురపాలక శాఖ విభాగాలు అన్నీ ఇక్కడి నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ భవనం అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటోంది. వచ్చే నవంబర్ లేదా డిసెంబర్ నాటికి అక్కడ క్వాంటమ్? కంప్యూటర్ ఏర్పాటు కానుంది.ఒక్కో సంస్థ అడుగిడుతోందిలా!వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బ తీసిన అమరావతి బ్రాండ్ ఇమేజ్?ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. అమరావతిని పురోగతిని ఇకపై ఎవరూ అడ్డుకోలేరని బ్యాంక్‌లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడి దారుల్లో ప్రభుత్వం నమ్మకాన్ని కలిగించింది. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా అమరావతిలో రూ.44,600 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.2014-2019 మధ్య భూములు తీసుకున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఒకే రోజున 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అదనంగా మరో 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సంస్థలు ప్రస్తుతం తమ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నాయి.బిట్స్ అమరావతి క్యాంపస్‌ని రూ.1000 కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్ఎల్ఆర్ఐ, నేషనల్‌లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు కూడా త్వరలోనే తమ నిర్మాణ నిర్మాణాలు ప్రారంభించనున్నాయి.

## అలాంటి వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లింది



**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్- కార్యాలయంపై(వైసీపీ దాడికి ప్రయత్నించడాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. మీడియా స్వేచ్ఛపై దాడి చేయడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన మీడియాపై వైసీపీ దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మీడియా సంస్థలపై అనేక వేధింపులు జరిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రౌడీ మూకలతో మీడియా కార్యాలయాలపైకి వెళ్లడం దారుణమని మంత్రి అన్నారు.వైసీపీ రౌడీ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బెదిరింపులు, దాడులతో మీడియాను భయపెట్టే రోజులు పోయాయన్నారు. దాడులు, ఒత్తిళ్లకు భయపడకుండా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ.. మీడియాను నడిపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల వైఖరిని ప్రజలు మర్చిపోరని తెలిపారు. మీడియాను అణగదొక్కే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అన్నవరం, చిన్న తిరుపతి దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం



**అమరావతి, ఏప్రిల్ 07:** రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఎన్.వి.సుధాకర్ రావుతోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. అలాగే కాకినాడ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఇనుకంటె వెంకట రోహిత్‌తోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ రెండు దేవాలయాల్లోని పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, ఒక బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి, విజయవాడ దుర్గ గుడి, శ్రీశైలం దేవాలయాల చైర్మన్లు, పాలక మండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా నామినేటెడ్ పోస్టులను దశల వారీగా భర్తీ చేసిన విషయం విదితమే.2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, దేవాలయాల పాలక మండలిలో ఈ మూడు పార్టీలకు చెందిన నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.

# ఇలాంటి సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్




**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపైవైసీపీ నేతల దాడులపై మంత్రులు కొలుసు పార్థసారది), ఆనం రామనారాయణ రెడ్డి(స్పందించారు. జగన్‌పై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులకు నిదర్శనమన్నారు. జగన్‌కు, తన వైసీపీ గూండా గ్యాంగ్‌కు ప్రజాస్వామ్యం అంటే చులకన భావమంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ ఓ నియంత అని.. తన మాటే అందరూ వినాలనే స్వభావం ఆయనదన్నారు. జగన్‌కు తన భజన చేసే మీడియా తప్ప... మిగిలిన మీడియా అంటే విద్వేషభావమని అన్నారు. జగన్, తన పార్టీ నేతలు చేసే దుర్మార్గాలను, కుట్రలను బట్టబయలు చేసే మీడియాపై జగన్ దాడులు చేయించారని మంత్రి ఆరోపించారు.
ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా 4వ స్తంభం అన్న ఇంగిత జ్ఞానం కూడా జగన్‌కు లేదు... రాదు అని మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్యంపై దాడులకు పాల్పడే సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్ అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మనం ఏమి ఇస్తామో.. అది కూడా అలాగే తిరిగి ఇస్తుందన్నారు. 151 నుంచి 11 సీట్లకు పడిపోయినా జగన్ అండ్ కో కు సిగ్గూ, శరం లేకుండా మీడియాపై దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జగన్ తెచ్చిన మావిగన్ చేతిలోనే ఆయన రాజకీయ భవిష్యత్తు బలికావడం ఖాయమని మంత్రి పార్థసారథి వ్యాఖ్యలు చేశారు.సిగ్గు మాలిన చర్య: మంత్రి ఆనం రామనారాయణప్రజాస్వామ్యాన్ని అవమానించేలా మీడియా సంస్థలపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వైసీపీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నించడం దారుణమని మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే గొంతును అణచివేయడం వైసీపీ సంస్కృతి అని తీవ్ర విమర్శలు చేశారు. ఆందోళన ముసుగులో దాడులు చేసి భయపెట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. అమరావతి అంశంపై 'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రజలకు నిజాలు చెబుతున్న మీడియాను టార్గెట్ చేయడం దారుణమన్నారు. జగన్ వ్యాఖ్యలను ప్రశ్నించినందుకే ఏబీఎన్‌పై దాడులు జరగడం విచారకరమన్నారు.
'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ రాజకీయ లాభాల కోసం హింసను ప్రోత్సహించడం ప్రమాదకరమని హెచ్చరించారు. రౌడీ మూకలను వెంటేసుకొని స్వయంగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మీడియా సంస్థపై దాడికి పాల్పడడం వారి కుసంస్కారానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూసి రాష్ట్ర ప్రతి'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ష్ఠను దెబ్బతీయాలనే కుట్రలు సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను అంగీకరించలేని పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com